17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,25 ఏప్రిల్ 2024


# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

### - టీడీపీ అభ్యర్థి ఆనందరావు

### - కిత్తనచెరువు, సరిపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హామీ ఇచ్చారు. బుధవారం ఎన్నికల ప్రచారం బుధవారం, కితన చెరువు, సరిపల్లి గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ప్రచారంలో అడుగడుగున జగన్ పాలన గురించి చెప్పుకొచ్చి డ్రైన్లు, కరెంటు, మంచినీరు, రోడ్లు సరిగా లేవని ప్రజలు ఆనందరావు దృష్టికి తీసుకువచ్చారు. మా పార్టీ తెలుగుదేశం రాగానే మీ అందరికీ కాలనీలలో డ్రెయిన్ లు, మంచినీరు కొరత రాకుండా అందుబాటులో తీసుకొస్తామని ఆనందరావు హామీ ఇచ్చారు. పోతుల బుజ్జి, పులపర్తి వెంకటేశ్వరరావు, కుంచె గౌరీ శ్రీనివాస్, ఎల్లమిల్లి శ్రీను, బండారు వెంకటేశ్వరరావు, గెద్దం సురేష్, రాయుడు అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, త్రిమూర్తులు, తొత్తరమూడి కృపానందం, తృపటపల్లి శ్రీను, గెద్దం సత్యనారాయణ, కంఠంశెట్టి వెంకటేశ్వరావు, ఇంజే సుధాకర్, చవటపల్లి పెదబాబు, చవటపల్లి పేరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఊడుతున్న ఫ్యాన్ రెక్కలు







- 2004, 2014 2019 ఎన్నికల్లో పనిచేసిన ప్రధాన నాయకులు ఎం.ఎస్.ఆర్.రెడ్డిపై దుమారం
- ఒకే వర్గం సిండికేట్‌గా రూ. వందల కోట్లు సంపాదిస్తున్నారంటూ విమర్శలు
- ఆత్రేయపురంలో ఇసుక ర్యాంపులు పూర్తిగా మూసివేత
- వాడపల్లి వెంకన్న చైర్మన్ గిరి ఆత్రేయపురానికి దూరం
- ఉబలంక ఇసుక ర్యాంపుతో రెడ్డి సిండికేట్ కోట్ల దోపిడీ
- ప్రత్యర్థులను, ఓటర్లను డబ్బు మూటలతో ఆకట్టుకునేందుకు రూ. కోట్లతో సిద్ధం
- వచ్చే ఎన్నికల్లో విజయానికి డబ్బుతో భారీ స్కెచ్
- టిడిపి నుంచి నేటికీ వలలో పడని పెద్ద చేపలు
- ఎవరు దొరికితే వారికి వైసీపీ కండువాలు
- ప్రజల్లో బండారుపై పెరిగిన సింపతీ

గత సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా రెండుసార్లు స్వల్ప ఆధిపత్యాన్ని కట్టబెట్టిన రావులపాలెం నియోజక వర్గంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ఆ పార్టీకి షాక్ ఇచ్చేలా కనిపిస్తున్నాయి. బయటకు స్నేహగీతం ఆలపిస్తున్న నియోజకవర్గ నాయకులు పోలింగ్ దగ్గర పడేకొద్దీ మట్టుపెట్టడానికి తెరవెనుక మంత్రాంగం జోరుగా నడుపుతున్నారు. కట్టప్పలను గుర్తించే పని వైసీపీ అభ్యర్థి చేయలేని పరిస్థితి. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేనమామ బలంగా చాడో ఎమ్మెల్యే గా ఆర్థిక వ్యవహారాలు చక్కబెడుతూ ఉంటాడట... ఎమ్మెల్యే చాలా మంచోడేట కానీ ఆయన మేనమామే నండి... పెద్ద తలనొప్పి అనే పరిస్థితి చాలా గ్రామాల్లో వినిపిస్తోందట... రూ.కోట్ల ఇసుక సిండికేట్ వ్యాపారం కోసం ఆత్రేయపురంలో ఉన్న ఐదు ఇసుక ర్యాంపులు మూసేసి.. కేవలం ఊబలంక ఇసుక ర్యాప్ మాత్రమే తెరచి కోట్లు దోచుకుంటున్నారని.. దీని వెనుక ఎం.ఎస్.ఆర్.రెడ్డి హస్తం ఉందని అంటున్నారు. పెద్ద సిండికేట్ మాఫియాను నడుపుతూ ప్రత్యేకంగా ప్రత్యర్తి సామాజిక వర్గాన్ని పూర్తిగా అణగదొక్కి ఆర్థికంగా ఎదుగుదల లేకుండా తొక్కేసారని చెబుతున్నారు. ఓటర్ల తీర్పు స్పష్టంగా బండారు బ్రదర్స్ వైపు ఉందని పెద్దయెత్తున వస్తున్న స్పందన తో ఓటు కు ఐదు వేలైనా ఇచ్చి గెలుపు వైపు వెళ్లాలని పక్కా స్కెచ్ వేస్తున్నారని చెబుతున్నారు.

అమరావతి,ప్రత్యేక ప్రతినిధి

గత సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా రెండుసార్లు స్వల్ప ఆధిపత్యాన్ని కట్టబెట్టిన రావులపాలెం నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ఆ పార్టీకి షాక్ ఇచ్చేలా కనిపిస్తున్నాయి. బయటకు స్నేహగీతం ఆలపిస్తున్న నియోజకవర్గ నాయకులు పోలింగ్ దగ్గర పడేకొద్దీ మట్టుపెట్టడానికి తెరవెనుక మంత్రాంగం జోరుగా నడుపుతున్నారు. కట్టప్పలను గుర్తించే పని వైసీపీ అభ్యర్థి చేయలేని పరిస్థితి. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేనమామ ఉంటాడట... ఎమ్మెల్యే చాలా మంచోడనీ కానీ ఆయనేనండి... పెద్ద తలనొప్పి అనే పరిస్థితి చాలా గ్రామాల్లో వినిపిస్తోందట... రూ.కోట్ల ఇసుక సిండికేట్ వ్యాపారం కోసం ఆత్రేయపురంలో ఉన్న ఐదు ఇసుక ర్యాంపులు మూసేసి.. కేవలం ఊబలంకలో మాత్రమే ర్యాప్ తెరచి కోట్లు దోచుకుంటున్నారని.. దీని వెనుక ఎం.ఎస్.ఆర్.రెడ్డి హస్తం ఉందని అంటున్నారు. పెద్ద సిండికేట్ మాఫియాను నడుపుతూ ప్రత్యేకంగా ప్రత్యర్థి సామాజికవర్గాన్ని పూర్తిగా అణగదొక్కేసారని చెబుతున్నారు. ఓటర్ల తీర్పు స్పష్టంగా బండారు బ్రదర్స్ వైపు ఉందని పెద్దయెత్తున వస్తున్న స్పందన చేబుతుంది. 2004, 2014, 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పనిచేసిన డెబ్బై శాతంద్వితీయ,తృతీయశ్రేణినాయకులు నియోజక వర్గంలో ప్రస్తుతం మౌనంగా ఉండటం, పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ముందుకు రాకపోవడం నియోజకవర్గ టిడిపికి ఇక్కడ బాగా కలిసివచ్చే అంశంగా చెబుతున్నారు. 70 శాతం కార్యకర్తలు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నారట, వారికి అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం చేయడం గానీ, ఇతర వ్యాపారాలు కల్పించడం గాని ఎం.ఎస్.ఆర్.రెడ్డి ఎప్పుడూ చేయలేదని, ఓ నియంత దృక్పథంతో రెడ్డి సిండికేట్‌కి మహారాజుగా వ్యవహరించి ఆయన నేడు వందల కోట్లకు అధిపతిగా మారాడని చెబుతున్నారు. వైసీపీ అభ్యర్థి గెలుపుకి నియోజకవర్గంలో లక్ష ఓట్లు రూ 5000 చేసి అయినా కొనడానికి సిద్ధంగా ఉన్నారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. టిడిపి, జనసేనలో కీలకంగా ఉన్న నాయకులకు లక్షలకు లక్షలు

- తరువాయి 2లో..

## టీడీపీ రెబల్ అభ్యర్థి పరమట శ్యామ్ నామినేషన్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ సమనస గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ స్థానిక అర్‌డిఓ కార్యాలయం నందు నామినేషన్ దాఖలు చేశారు. తన స్వగ్రామం సమనస నుండి వేల మంది అభిమానుల సమక్షంలో భారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా భారీగా అభిమనులు తరలివచ్చి మద్దతు తెలిపారు. ఆయన గతంలో సమనస గ్రామంలో టిడిపి సర్పంచ్ గా విజయం సాధించివున్నారు. టిడిపి రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. ప్రజలు అందరూ దీవించాలని శ్యామ్ కోరారు.

## కోలాహాలంగా బండారు నామినేషన్

### - ఆత్రేయపురం మండలం నుండి వేలాదిగా కార్యకర్తలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** టిడిపి, జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా బండారు సత్యానందరావు బుధవారం చేపట్టిన నామినేషన్ కార్యక్రమానికి ఆత్రేయపురం మండలం నుండి వేలాదిగా కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల పరిధిలోని 17 గ్రామాల నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో నామినేషన్ కు తరలి వెళ్లడంతో టిడిపి శ్రేణులలో ఆనందోత్సవంలో వున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బండారుకు అత్యధిక మెజార్టీ సాధించడమే లక్ష్యంగా మండల కేంద్రం ఆత్రేయపురం నుంచి టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సుమారు పదివేల మంది కార్యకర్తలు ఆత్రేయపురం మండలంలోని 17 గ్రామాల నుంచి మోటార్ బైక్లు, ఆటోలు, టాటా ఐషర్ వాహనాల్లో తరలి వెళ్లినట్లు టిడిపి శ్రేణులు అంచనా వేస్తున్నారు. ర్యాలి గ్రామం నుంచి మద్దూరు సుబ్బారావు, పెరిచెర్ల వర్మ, పాలింగి రవిచంద్ర, అంకపాలెం గ్రామం నుంచి కరుటూరి నరసింహారావు, కుదుప కృష్ణమూర్తి, లొల్ల గ్రామం నుంచి కాయల జగన్నాథం, పేరవరం గ్రామం నుంచి ముళ్లపూడి భాస్కరరావు, వద్దిపర్రు నుంచి జుజ్జవరపు శ్రీహరి, ఉచ్చిలి నుంచి తోటకూర సుబ్బరాజు, మెర్లపాలెం గ్రామం నుంచి మెర్ల రాము, లక్ష్మీపతి, మల్లవరపు నాగరాజు తదితరుల ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# జనం గుండెల్లో జగన్

### -చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నింటికి ముగింపే.. తుప్పుపట్టిన సైకిల్ ఇక మూలకే..

### - బొమ్మూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి వేణు



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి జగన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని, చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆ పథకాలన్నీ కనుమరుగవుతాయని మంత్రి, వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. బుధవారం రాత్రి రాజమండ్రి రూరల్ మండలం బొమ్మూరు గ్రామంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోందేశి శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో జె.ఎల్.బి నగర్, పంచాయతీ వీధి, కొత్తపేట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ మూడు పార్టీల కూటమి మోసాలకు వైకాపాకు ఓట్లు వేసి చెంపచెళ్లు మనేలా సమాధానం చెప్పాలి. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. జగన్ విద్యా, వైద్య, ఆరోగ్యం రంగాల్లో మార్పులు తీసుకువచ్చారని పర్. గ్రామ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. 58 నెలల్లో పేదల బతుకుల్లో వెలుగు నింపామన్నారు. దోచుకోవడం, పంచుకోవడం వారి అలవాటని.... అయితే జగన్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ధనికులకు, పేదలకు వేర్వేరు చదువుల వ్యత్యాసం తుడిచివేశామన్నారు. చంద్రబాబు పేరు చెబితే ఒక మంచి పని కూడా గుర్తుకురాదన్నారు. సంక్షేమ పథకాలను డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైఎస్సార్‌సిపి ప్రభుత్వానిదన్నారు. చంద్రబాబు మోసగాడని, జగన్ నిజాయితీపరుడని హితవు పలికారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం.. బడుగు బలహీన వర్గాల సామాజిక సాధికారత కోసం కృషిచేసిన మన ముఖ్యమంత్రి జగనన్నను మళ్ళీ గెలిపించాల్సి ఉందని, అప్పుడే పేదలకు, ధనవంతులకు మధ్య అంతరం తొలగి పోతాయన్నారు. మరో 18 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. మీకు మంచి జరిగి ఉంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నక్కా రాజబాబు,మద్దాల అను,చెల్లయమ్మ, త్యాగరాజు,దాకే శ్రీను,రెల్లి రమణ,తోడేటి రాజా,సుబ్బారెడ్డి, రామారెడ్డి,అంగాడ సత్యప్రియ,పెయ్యల రాజేష్,నక్కా రాజేంద్ర, సమీరా,ఆశా,శేఖర్,రాహుల్,తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం బాగుపడుతుంది

### -జగన్ వల్ల నష్టపోయిన ఆంధ్రప్రదేశ్
### -వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపండి
### -ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల పట్ల వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం
### -చంద్రబాబు ఉద్యోగులను,పెన్షనర్లను బాగా చూసుకునేవారు
### -మీడియాతో ఆంధ్రా పెన్షనర్ల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరాయన్,పెద్దన్నగౌడ్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆంధ్రా పెన్షనర్ల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పి.సుబ్బరాయన్,బి.పెద్దన్నగౌడ్ ఆకాంక్షించారు.సూర్య హోటల్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని, సకాలంలో వారికి జీతాలు, పెన్షన్లు ఇవ్వకుండా ఇబ్బందులపాలు చేశారని మండిపడ్డారు.నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా తమకు రావలసిన బకాయిలు ఇవ్వలేదని, మెడికల్ బిల్లులు రావడంలేదు,సంవత్సరాల తరబడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడంలేదని విమర్శించారు.17 లక్షల ఓట్లు ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ఈసారి టీడీపీ కూటమిని గెలిపించుకుంటారని చెప్పారు.తమ సర్వీసులో జగన్ లాంటి అధ్వాన ముఖ్యమంత్రిని చూడలేదని, ఇలాంటి సీఎం ఈ రాష్ట్రానికి అవసరం లేదన్నారు.చంద్రబాబు 72 శాతం పూర్తి చేసిన పోలవరం ప్రాజెక్టుకు జగన్ గ్రహణం పట్టించారని,76 శాతం పూర్తయిన రాజధాని అమరావతిని నాశనం చేశారని సుబ్బరాయన్,పెద్దన్నగౌడ్ ధ్వజమెత్తారు.జగన్ నుంచి రాష్ట్రాన్ని రక్షించుకునేందుకు ఈ ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని తమ ఆంధ్రా పెన్షనర్ల పార్టీ నిర్ణయించిందని వారు తెలిపారు.ప్రజలు కూడా జగన్ నుకు బుద్ధి చెప్పి, వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి కూటమి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని సుబ్బరాయన్, పెద్దన్నగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కూటమికి మద్దతుగా పోస్టర్ ఆవిష్కరించారు.విలేకరుల సమావేశంలో ఆంధ్రా పెన్షనర్ల పార్టీ కార్యదర్శి పి.సత్యనారాయణమూర్తి,కోశాధికారి టి.నాగభూషణం, సంయుక్త కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మాధురి విద్యార్థులు విజయభేరి

### - ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫ్లెక్సీలతో ఉపాధ్యాయులు ర్యాలీ





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** 10వ తరగతి ఫలితాలలో మాధురి విద్యాలయ విద్యార్థులు విజయభేరి మోగించారు. సోమవారం విడుదలైన టెన్త్ క్లాస్ ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచడంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు బుధవారం విద్యార్థుల ఫ్లెక్సీలతో పట్టణ పరిధిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మాధురి విద్యాలయలో చదివిన గొల్లపల్లి అమృతాంబికాకు 600 మార్కులకు 593, కసిరెడ్డి సత్యకు 600కు గాను 590, పక్కుర్తి తేజస్వికి 600కు 588 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. దీంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫ్లెక్సీలు, బ్యానర్లతో పట్టణ పరిధిలో వివిధ వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. గొల్లప్రోలు పట్టణ పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి కసిరెడ్డి సత్య, అలాగే మండల పరిధిలో అత్యధిక మార్కులతో సత్తా చాటిన అమృతాంబిక, తేజస్వినీలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా మాధురి విద్యాసంస్థల అధినేత కదారి తమ్మయ్యనాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది తమ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో పరీక్షలకు హాజరైన 122 మందిలో 64 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించగా 115 మంది 400 పైగా మార్కులు సాధించడం జరిగిందన్నారు. గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలో తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడంపై తమ్మయ్య నాయుడు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, పాఠశాల కరెస్పాండెంట్ సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 'చంద్రబాబు'ను కలిసిన వంతల, మిరియాల



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ రంపచోడవరం ఎస్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి, రంపచోడవరం మాజీ శాసనసభ్యులు వంతల రాజేశ్వరి బుధవారం కలవడం జరిగింది. జనసేన సైన్యంతో, బిజెపి సహకారంతో, టిడిపి పాలనా అనుభవంతో ఇక ఎన్నికల సమరాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు తెలుగు తమ్ముళ్లు సన్నద్ధం అవుతున్నారు. రాష్ట్రంలో సీఎం గా చంద్రబాబు నాయుడు, రంపచోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలనే ఉద్దేశంతో కలిసి పనిచేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పిలుపు మేరకు రంపచోడవరం నియోజకవర్గం పార్టీ అభ్యర్థి మిరియాల శిరీష దేవి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ఎటువంటి తారతమ్యాలు లేకుండా అందరం కలిసి సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వవైభవాన్ని తిరిగి తీసుకొస్తామని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పార్టీల ఐక్యత తో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవిని భారీ మెజారిటీతో నెగ్గించి, టిడిపి జెండాను రెపరెపలాడిచాల్సిన అవసరం అందరిపై ఉందని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

## వైసీపీ అరాచకపాలనకు ముగింపు పలకాలి

### - కూటమి టీడీపీ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



**అమలాపురం /ముమ్మిడివరం, మేజర్ న్యూస్ :** అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వ అరాచకాలకు ముగింపు పలకాలంటే ప్రజలంతా ఓటు అనే వజ్రాయుధాన్ని సద్వినియోగం చేసుకుని కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ముమ్మిడివరం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్తి దాట్ల సుబ్బరాజు (బుచ్చి బాబు) కోరారు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని కాట్రేనికోన మండలంలో లక్ష్మీవాడ, పెనుమళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజుకు ప్రజలు స్వాగతం పలికి హారతులు పట్టారు. గ్రామంలో ఇంటింటా తిరిగిన సుబ్బరాజు మే 13న జరగబోయే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు సైకిల్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ వైసీపీ అయిదేళ్ల పరిపాలనలో అన్ని వస్తువులకు అధిక ధరలు పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులు గురిచేశారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రలకు విఘాతం కలిగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో తన హాయంలో ఎటువంటి వివాదాలు లేకుండా శాంతి భద్రతలు పరిరక్షించామని, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే వర్గాల మధ్య విభేధాలను సృష్టించి ఆపై తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ముమ్మిడివరం నియోజకవర్గ అభివృద్ధిని చూడాలంటే సైకిల్ గుర్తుపై ఓటువేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తానని సుబ్బరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి జంగా గౌతమ్ నామినేషన్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా జంగా గౌతమ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అభ్యర్థి అయితాబత్తుల సుభాషిని, ఏఐసీసీ మెంబర్స్ చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, సిపిఐ, సిపిఎం, నాయకులు కే.సత్తిబాబు, కారం వెంకటేశ్వరరావు, పిసిసి ఉపాధ్యక్షులు ముషణి రామకృష్ణ, కొత్తూరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, పిసిసి సెక్రెటరీ మాచవరపు శివన్నారాయణ, మహమ్మద్ ఆరిఫ్, పిసిసి అధికార ప్రతినిధి గెడ్డం సురేష్ బాబు, ములపర్తి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు ప్రక్రియను పరిశీలించిన కమలకంత్



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లి నియోజక వర్గ పరిధిలో బుధవారం కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం అసెంబ్లి నియోజక వర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు కమలకంత్ సరోచ్ సందర్శించడం జరిగింది. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కొవ్వూరు నియోజక వర్గం పరిధిలో చేసిన ఏర్పాట్లు, నామినేషన్ దాఖలు ప్రక్రియని వ్యక్తిగతంగా హాజరై పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ ఆయనకు స్వాగతం పలికారు. నియోజక వర్గ పరిధిలో చేపట్టిన కార్యచరణ ప్రణాళికా పై వివరించడం జరిగింది. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందనీ, అభ్యర్థులకు వాటిపై అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ప్రచారం, అనుమతులు, కోడ్ ఉల్లంఘన తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

# పి.గన్నవరంలో వైసీపీ గెలుపు ఖాయమేనా

### - గెలుపు ధీమాతో క్యాడర్‌లో ఉత్సాహం
### - పరిశీలకుని పక్కా ప్రణాళికతో ముందుకు

**అమలాపురం, సూర్యప్రతినిధి :** పి.గన్నవరంలో సమీకరణాలు మారుతున్నాయా..? సంక్షేమ పథకాలు వైసీపీను అగ్రపథంలో నిలుపనున్నాయా..? ప్రచార పర్వంలో వైసీపీ వ్యూహాలు గెలుపు బాటకు బాసటగా నిలువనున్నాయా.. నియోజకవర్గంలో తాజాగా జరుగుతోన్న చర్చఇదే కాగా గత కొన్ని రోజులుగా పెరుగుతోన్న గ్రాఫ్‌ను బట్టి ఇదే జరగబోతుందన్న చర్చ అయితే నియోజకవర్గ వ్యాప్తం జరుగుతోంది.. ఇదే మాటను నియోజకవర్గ పరిశీలకునిగా ఉన్న వైసీపీ సీనియర్ నేత చెల్లుబోయిన శ్రీనివాస్ ఘంటాపథంగా చెబుతున్నారు.. ఇదే విషయంపై నియోజకవర్గ పార్టీ క్యాడర్‌కూడా అంతే దీమాను వ్యక్తం చేస్తోంది..
సరికొత్త పంథాలో ప్రచార పర్వం..నియోజకవర్గంలో వైసీపీ ప్రచారంలో భాగంగా ఒక్క అభ్యర్థిపైనే మొత్తం భారం పెట్టకుండా పరిశీలకునితోపాటు అభ్యర్థి వేణుగోపాలరావు కుటుంబికులు, పార్టీలోని సీనియర్ నేతలు ప్రత్యేక బృందాలుగా విడిపోయి గడచిన అయిదేళ్ల



కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో వివరిస్తున్నారు.. గ్రామ స్థాయిలో ఎక్కడికక్కడే ప్రత్యేక సమావేశాలు పెట్టి మరోసారి పార్టీ గెలిస్తే ప్రజలకు ఎంతవరకు మేలుజరుగుతోందోవివరిస్తున్నారు..ఎక్కడ్కైనా అసంతృప్తులు ఉన్నా, లేకపోతే అంతర్గత ఇబ్బందులున్నా వాటిపై వెంటనే దృష్టిసారించి ఆక్షణమే పరిష్కరించగలుగుతున్నారని తెలుస్తోంది..
సమస్యల పరిష్కారంలోనూ..గ్రామాల్లో సుధీర్ఘకాలంగా తిష్టవేసి ఉన్న పలు సమస్యల పరిష్కారానికి ప్రజలకు నిర్ధిష్టమైన హామీలు ఇవ్వడం, గెలిచిన వెంటనే ఏం చేయగలం అనే విషయాలపై భరోసా కల్పించడంతోపాటు మళ్లీ జగన్ అధికారంలోకి రావడం వల్ల ఎటువంటి సంక్షేమ పథకాలుద్వారా ప్రజలకు లబ్ధి చేకూరనుంది.. ఇలా అనేక కోణాల్లో ప్రజలతో మమేకమై నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది..
తన మార్కు వ్యూహాల్లో నిమగ్నమవుతూ..అమలాపురం నియోజకవర్గంలో వైసీపీ సీనియర్ నేతగా సుధీర్ఘ అనుభవం ఉన్న చెల్లుబోయిన శ్రీనివాస్ అబ్జర్వర్‌గా ఉండడం కూడా తన మార్కు వ్యూహాల్లో ముందుకు దూసుకుపోవడం సాధ్యమవుతోందని పార్టీ క్యాడర్ చెబుతోంది.. ఎక్కడికక్కడే సమస్యలపై దృష్టిసారించడం, ఎన్నికల్లో ప్రణాళికతో ముందుకు వెళ్లడం, బూత్ స్థాయిలో ప్రణాళిక తదితర అంశాలపై నియోజకవర్గ పరిశీలకునిగా చెల్లుబోయిన తనదైన మార్కు చూపిస్తున్నారన్న చర్చ జరుగుతోంది..ఏదిఏమైనప్పటికీ నియోజకవర్గంలో వైసీపీ గ్రాఫ్ పెరుగుతోందని సమాచారం.

## తెలుగుదేశంలో చేరిన వేమగిరి మాజీ ఉపసర్పంచ్ జానకి రామయ్య



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** వేమగిరి మాజీ ఉపసర్పంచ్ సూరపరెడ్డి జానకి రామయ్య బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వేమగిరి దేవి జనార్ధన నగర్,గొల్లల వీధి,పంచాయతీ వీధి, ముత్యాలమ్మ దిబ్బ,పల్లపు వీధిలో టీడీపీ జనసేన,బీజేపీ నాయకులతో,కార్యకర్తలతో కలిసి గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారి కుమార్తె కంఠమనేని శిరీష సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కూటమి అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వైకాపా పాలనలో అన్ని రకాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నకిలీ మద్యం జగన్ బ్రాండ్లను సేవించి అనేకమంది అనారోగ్యానికి గురై మృత్యువాత పడుతున్నారని గోరంట్ల అన్నారు. జగన్ రెడ్డి బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదు అని మటన్ నొక్కి అరకోర మందికి డబ్బులు వచ్చాయి తప్ప పూర్తిస్థాయిలో ఎవరికి మేలు జరగలేదని,కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, మోడీ,పవన్ కళ్యాణ్ ల పాలన రాష్ట్రానికి చాలా అవసరమని ,అలాగే రూరల్ నియోజకవర్గంలో ఇళ్ళ సమస్య ఎక్కువగా ఉందని అధికారం వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరి సొంతింటి కలను నెరవేరుస్తామని,అలాగే రోడ్లు డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలును కల్పిస్తామని గోరెంట్ల అన్నారు. రూరల్ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి సైకిల్ గుర్తుపై ఓటేయాలని,పార్లమెంట్ స్థానానికి కమలం గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలని గోరంట్ల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడియం మండల ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్,కడియం మండల పార్టీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్,రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాన్ని సత్యనారాయణ,వేమగిరి గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తుల కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి,తూర్పుగోదావరి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పితాని శివ రామకృష్ణ,వాసంశెట్టి నాగబాబు,జనసేన నాయకులు గట్టి సుబ్బారావు, కొప్పిశెట్టి రాజేష్, జంగా వినోద్, గట్టి నరసయ్య,పాఠంశెట్టి రాంజీ, కలిదిండి గోవింద్,ప్రత్తిపాటి రామారావు చౌదరి,యనమదల రాజు,కొప్పిశెట్టి నాగేశ్వరావు,దంగేటి శ్రవణ్, దంగేటి రామ్ ప్రసాద్,ఈదూపుగంటి రమేష్,వాసంశెట్టి బాలాజీ,జోగి చక్రవర్తి,ద్రాక్షారాపు వాసు,పిన్నింటి ఏకబాబు, ఆళ్ల ఆనందరావు,ముమ్మిడి దేవి నాగేశ్వరావు,తలారి మూర్తి,బీజేపీ నాయకులు ఒంటెద్దు స్వామి, అడపా వర ప్రసాద్,జాలిది కృపారావు,వరగోగుల వెంకటేశ్వరరావు,ఈతకోట రాజకుమార్,ముత్తాబత్తుల విజయ,మద్ద మణి పాల్గొన్నారు.

## చింతూరు వారపు సంతలో కూటమి నాయకులు విస్తృత ప్రచారం



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండల కేంద్రంలో బుధవారం సంతలో సార్వత్రిక ఎన్నికల పార్లమెంటు నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి శ్రీమతి కొత్తపల్లి గీత, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మిరియాల శిరీష దేవి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి షాపుకు ప్రతి వ్యక్తిని కలిసి ఓటును అభ్యర్థిస్తూ విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డి.వి. రమణారెడ్డి, భారతీయ జనతాపార్టీ నాయకులు పాయం వెంకయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు నోముల రామారావు, కట్టమ్ ముత్తయ్య, బిజెపి విస్తారక్ సురేష్ రెడ్డి, కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు తుర్రం చిన్న ముత్తయ్య, శీలం తమ్మయ్య, గడ్డం సురేష్ చౌదరి, కట్ట శంకర్, శ్రీరామ్మూర్తి రెడ్డి, సాల్మన్ రాజు, బాలకృష్ణ, దూలయ్య, వినోద్ కుమార్, సునీత,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హొదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

### -కాంగ్రెస్ పార్టీ పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి కొండేటి



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రానికి ప్రత్యేక హొదా ఇవ్వడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పి. గన్నవరం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు అన్నారు. ఆయన పి.గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టాల జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన పి.గన్నవరం సొసైటీ మాజీ డైరెక్టర్ చిట్టాల నారాయణమూర్తితో సహా సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కొండేటి చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీ కండువారికి కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. తనను నమ్మి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న కార్యకర్తలకు న్యాయం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు సహకార అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అంబాజీపేట మండల అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ, నాయకులు తెగడ నరసింహ మూర్తి, అడ్డగళ్ళ నారాయణరావు, చిట్టాల ఆర్య శ్రీను, పోలిశెట్టి నాగబాబు, తదితరుల పాల్గొన్నారు.

## 6వ రోజు రెండు నామినేషన్లు దాఖలు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 53-రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి బుధవారం రెండు నామినేషన్లు దాఖలు చేశారు. 6వ రోజు రెండు నామినేషన్ పత్రాలు రావడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్, అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పోటీ చేసేందుకు మారేడుమిల్లి మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన దుమంతు విశ్వనాథం తండ్రి రామ్మూర్తి అనే వ్యక్తి ఒక్క నామినేషన్ పత్రాన్ని సమర్పించడం జరిగింది. అలాగే కపిలేశ్వరపురం మండలం వడ్లమూరు గ్రామానికి చెందిన మానుపూడి సుబ్బారావు తండ్రి సోమయ్య పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున ఒక్క నామినేషన్ పత్రం సమర్పించడం జరిగిందని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎ. జ్యోతి కృష్ణ, తాసిల్దార్ నాగరాజు, డిప్యూటీ తాసిల్దార్లు యన్.వి.వి. సత్యనారాయణ, బి.రాజు, శివ, రామకృష్ణ, చైతన్య, విశ్వనాథ్, సరిత, బాలాజీ, శ్రీధర్, రవీంద్రబాబు, వీరభద్రరావు, ఎ.సత్య నారాయణ, సీనియర్ సహాయకులు లక్ష్మణరావు, పాలు బాబు, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి శ్రీ పుష్పోత్సవం

### - ముగిసిన వెంకన్న కళ్యాణోత్సవాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహొత్సవాలు బుధవారంతో ముగిసాయి. పండితులు రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి శ్రీ పుష్పోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను తిలకించి పులకిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కందుల దుర్గేష్ చేతుల మీదుగా ముక్కామలలో జనసేనలో చేరికలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో ఏప్రిల్ 23వ తేదీ మంగళవారం నిడదవోలు నియోజకవర్గజనసేన తెదేపా భాజపాల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ బూరుగుపల్లి శేషారావు బోగవల్లి ప్రసాద్ ల ఇంటింటికి ప్రచారం కార్యక్రమం విజయవంతం అవ్వటంతో జనసేన తెదేపా శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి ఈ సందర్భంగా జనసేన పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు కార్యక్రమం జరిగింది ముక్కామల గ్రామంలోని శ్రీ కేశవ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కన్నాజి సూరి పండు తన అనుచరులతో కలిసి కందుల దుర్గేష్ సమక్షంలో జనసేన పార్టీలోకి జాయిన్ అయ్యారు వారికి కందుల దుర్గేష్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు ఈ సందర్భంగా కన్నాజిసూరి పండు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలు నచ్చి ఆ పార్టీలోకి జాయిన్ అవుతున్నానని నిడదవోలు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ విజయానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గండేపల్లి హనుమంతరావు చిట్టిడి త్రిమూర్తులు ఓదూరి నరసింహస్వామి రేలంగి రాజేష్ కనికనీడి రామాంజనేయులు కనికనీడి శ్రీను మారిశెట్టి దుర్గారావు బొల్లం పుల్లయ్య గట్టి ప్రసాద్ లంక రాజు అంబటి అశోక్ మారిశెట్టి వెంకటేశ్వరరావు బొరుసు సాయిరాం దూడల శ్రీనివాస్ సత్యనారాయణ అడపా జగదీష్ గంటా భాస్కర్ పి సూర్యనారాయణ ముత్యాల సర్వారాయుడు ముత్యాల బాబ్జి ఉమ్మడి నాయుడు ఉమ్మడి మణికంఠ స్వామి ఉమ్మడి పూర్ణయ్య మైపాల సాయి నరుకుల రాము తోరాట రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఊడుతున్న ఫ్యాన్ రెక్కలు

1పేజి తరువాయి

ఎరచూపి వారికి కండువా వేయించాలని నిత్యం అదే పనిగా ఓ టీం తిరుగుతుందని చెబుతున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో బండారు బ్రదర్స్ కు మంచి ఫాలోయింగ్ ప్రజల్లో పెరిగినట్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఆత్రేయపురం మండలానికే ఎప్పుడు వాడపల్లి వెంకన్న ఛైర్మన్‌గిరి కట్టబెట్టేవారు.
అయితే ఈసారి అలా చేయకుండా రావులపాలెం మండలానికి ఛైర్మన్‌గిరి కట్టబెట్టడంతో ఆత్రేయపురం ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఏర్పడిందట. ర్యాంపుల్లో ఇసుక మాఫియా నియంతృత్వ పోకడే ఫ్యాన్ గాలి తగ్గడానికి కారణమైందనేది విశ్లేషణ.
రెండుసార్లు వరుసగా నెగ్గించుకున్నా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోవడం, రోడ్లు, త్రాగునీరు గ్రామాల్లో సమకూర్చడంలో విఫలమవ్వడం, అవినీతి పెరిగిపోవడం నేటి పరిస్థితికి కారణంగా చెబుతున్నారు. బండారు సోదరుల విజయం ఆపడం ఎవరివల్లా కాదని కూడా బలంగా చెబుతున్నారు. ఓటరు నాడి ఏమిటో వేచి చూద్దాం.

## మహిళల నీరాజనాల మధ్య ఇంటింటికి కందుల, బూరుగుపల్లి, బోగవల్లి

### -నల్లాకులవారిపాలెం కొత్తపల్లి, పెరవలి గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం నుండి జనసేన టిడిపి భాజపాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయుచున్న కందుల దుర్గేష్ ఏప్రిల్ 24వ తేదీ బుధవారం పెరవలి మండలం లో నల్లాకులవారిపాలెం కొత్తపల్లి పెరవలి గ్రామాలలో ఇంటింటికి ప్రచారం రోడ్ షో నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పార్టీల జెండాలు బైకులతో పాల్గొని సంఘీభావం ప్రకటించారు మహిళలు ఇంటింటికి హారతులు ఇస్తూ కందుల దుర్గేష్ విజయం తథ్యమని ఆశీర్వదించారు ఈ సందర్భంగా కందుల దుర్గేష్ తెదేపా ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు జనసేన నిడదవోలు సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ లు ఇంటింటికి తిరుగుతూ గ్రామాల అభివృద్ధి కి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఒక ఓటు గాజు గ్లాస్ గుర్తుపైన ఒక ఓటు కమలం గుర్తుపైన వేసి నిడదవోలు శాసనసభ్యులుగా దుర్గేష్ ను రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలుగా దగ్గుపాటి పురందరేశ్వరిని గెలిపించాలని అభ్యర్థించారు దానివల్ల రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కారు వచ్చి నవ్యాంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్ళవచ్చునని కావున మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో తమకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు జనసేన తెదేపాల్లోకి జాయిన్ అవ్వగా వారికి నాయకులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతి రాజు రవివర్మ నీటి సంఘం మాజీ అధ్యక్షులు బూరుగుపల్లి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రంగనీడి గంగాధరరావు నల్లాకులవారిపాలెం సర్పంచ్ నల్లకుల వెంకటేశ్వరరావు నల్లాకులవారిపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు కోపెళ్ళ నాని పెరవలి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి తెదేపా జనసేన నాయకులు పోప్పప్పు నాగేశ్వరరావు పాల సత్యవిరాస్వామి కోటిపల్లి మురళీకృష్ణ నందిప శ్రీనివాస చక్రవర్తి పొప్పుప్పు సూర్య నాగేశ్వరరావు తుల చినబాబు రంకి రెడ్డి ప్రసాద్ సలాది శ్రీహరి బండారు సాయిబాబు బండారు బాబి మారిశెట్టి పోతురాజు అబిశెట్టి సత్తిరాజు దొరస్వామి బొడ్డు రామాంజనేయులు మాణిక్రెడ్డి మురళీకృష్ణ నన్నుబోలు రాధాకృష్ణ బిజెపి నాయకులు సత్యనారాయణ కర్రి చిన్న నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా విజయం సాధిస్తాం... నగరాన్ని అభివృద్ధి చేస్తాం

### - 48వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఎన్నికల్లో తాను తప్పకుండా ఎమ్మెల్యేగా విజయం సాధించి నగరాన్ని అభివృద్ధి చేస్తామని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 48వ డివిజన్లో స్థానిక టీడీపీ నాయకులు కానేటి ప్రభుదాస్, అజ్జరపు రమేష్, కానేటి కృపామణి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ లు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణలతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురంధేశ్వరిని గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోతో పాటు రాజమండ్రి అభివృద్ధికి తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలతో ముద్రించిన మ్యానిఫెస్టోను ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలకు అందచేసి వివరించారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్దించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఖచ్చితంగా గెలిచేది కూటమేనని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమానికి చేపట్టాల్సిన అన్ని చర్యలు చేపడుతుందని ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా అన్నారు. సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఏనాడో బాటలు వేసిందని, జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలంతా కష్టాలు పడ్డారన్నారు. వైకాపా పట్ల ప్రజల్లో చాలా వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలంతా కూటమి అభ్యర్ధులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నగరంలో చేసిన సుందరీకరణను అభివృద్ధి అని చెప్పుకుంటూ వైకాపా అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ప్రజలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. సుందరీకరణకు... అభివృద్ధికి తేడా తెలియని వారు మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి అంటే శాశ్వతంగా నిలిచి ఉండాలి కానీ గాలి వానకు కొట్టుకుపోకూడదన్నారు. మంచి చేసేది ఎవరు... చెడు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమికి అధికారం ఇచ్చి వైకాపాకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దవులూరి నామీనేషన్ దాఖలు ఏర్పాట్లు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఈనెల 25వ తేదీ గురువారం పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ అభ్యర్థిగా దవులూరి దొరబాబు నామీనేషన్ వెయ్యనున్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంభందించి ఎమ్మెల్యే పోటీకి పెద్దాపురం నియోజక వర్గం నుంచి అభ్యర్థిగా ఖరారైన నేపథ్యంలో దొరబాబు 25వ తేదీన ఉదయం 11 గంటలకు నామీనేషన్ దాఖలు చెయ్యనున్నట్టు దొరబాబు చెప్పారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సామర్లకోట ప్రసన్నఆంజనేయ నగర్ లోని ఆయన గృహం నుంచి భారీ ప్రదర్శనగా బయలుదేరి పెద్దాపురం ఆర్డివో కార్యాలయంలో నామీనేషన్ దాఖలు చెయ్యనున్నట్టు చెప్పారు. ప్రధాన నామీనేషన్ ఇంచార్జి దొరబాబు వెయ్యనుండగా డమ్మీ నామినేషన్ గా రెండో సెట్ ఆయన సతీమణి దవులూరి చంద్రకళ దాఖలు చెయ్యనున్నారు. ఈ ర్యాలీ లో నియోజక వర్గ పరిధిలోని పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా ఇంచార్జి దొరబాబు కోరారు.

## జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీగా గోడపర్తి సత్యప్రసాద్



**ఎటపాక, మేజర్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా వైస్సార్ సిపి యువజన విభాగంలో ఎటపాక మండలం నందిగామ గ్రామానికి చెందిన గోడపర్తి సత్యప్రసాద్ ని జనరల్ సెక్రటరీగా నియమిస్తూ వైస్సార్సీపీ అధిష్టానం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధే లక్ష్యమని, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ అనంతబాబుకి, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కి, మండల అధ్యక్షులు తాని కొండా వాసుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. గోడపర్తి సత్యప్రసాద్ని యువజన విభాగం జనరల్ సెక్రటరీగా నియమించడం పట్ల మండల నాయకులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గం నియామకం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్సి విభాగంలో ఎటపాక మండలం నుండి జిల్లా కార్యదర్శిగా కుర్నిల వెంకటేశ్వర్లు (బుజ్జి), కర్లపూడి ప్రకాశరావు, సహాయ కార్యదర్శిగా మోతుకూరి ప్రసాద్ నియామకం అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఎన్నిక పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా నియామక పత్రాన్ని ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్సీల అందరి తరుపున వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వీరి నియామకానికి పలువురు వ్యక్తం చేశారు.

# టీడీపీకి దశాబ్దాల పాటు అధికారమిచ్చినా అభివృద్ధి శూన్యం

**-అయిదేళ్లలో నేను చేసిన అభివృద్ధి చూడండి**

**-ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజమండ్రి రూపురేఖలు మార్చేస్తా**

**-వార్డు పర్యటనలో ఎంపీ భరత్**



**రాజమహేంద్రవరం మేజర్ న్యూస్ :** రెండు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న ప్రతిపక్ష టీడీపీ నాయకులు రాజమండ్రి నగరాభివృద్ధి విషయాన్ని పట్టించుకోలేదని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని 7, 12, 37 వార్డులలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వైసీపీకి ఎందుకు ఓటు వేయాలో, ప్రతిపక్ష టీడీపీకి ఎందుకు ఓటు వేయకూడదో ప్రజలకు వివరించారు. రాజమండ్రి నగర మేయర్లుగా మూడు సార్లు టీడీపీ వారే ఉన్నారని, అదే విధంగా ఎమ్మెల్యేలుగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా పదవులు అనుభవించి రాజమండ్రి నగరానికి కానీ, ప్రజలకు కానీ ఏ విధంగా మేలు చేశారో చెప్పలేని పరిస్థితి వారిదన్నారు. ఎంత సేపూ రాజకీయాలను అడ్డుపెట్టుకుని ఎలా సంపాదించాలనే ఆలోచన తప్పిస్తే.. నగరాన్ని ఎలా అభివృద్ధి చేయాలని ఆలోచించారా అని టీడీపీ నేతలపై మండిపడ్డారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్న ప్రజలకైనా గౌరవం ఇచ్చారా, వారి సంక్షేమానికి కృషి చేశారా అంటే అదీ లేదు..ఇటువంటి అసమర్థ నేతలను ఎందుకు ఎన్నుకోవాలి, వారికెందుకు ఓటు వేయాలని ఎంపీ భరత్ సూటిగా ప్రశ్నించారు. నాయకునిపై పూర్తి నమ్మకంతో ఎన్నికలలో గెలిపిస్తే మీ వ్యాపారాలు, రాజకీయాలను అడ్డుపెట్టుకుని అడ్డదార్లలో సంపాదించమని కాదన్నారు. గెలిచి అధికారం చేపట్టిన ఆ అయిదేళ్ళ కాలంలో నువ్వేమి చేశావో ప్రజలకు తెలియాలన్నారు. నన్ను రాజమండ్రి ఎంపీగా ప్రజలు నెగ్గించారు..ఈ గడ్డపై పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ముందడుగు వేశానని తెలిపారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సహాయ సహకారాలు, సూచనలతో రాజమండ్రి నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి నగర రూపు రేఖలు మార్చానని తెలిపారు. చేయాలనే ఆలోచన, సంకల్పం ఉంటే ఎన్నైనా చేయవచ్చు అన్నారు. మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి, రైల్వే స్టేషను అభివృద్ధి, విమానాశ్రయం అభివృద్ధి పనులు, జాతీయ రహదారి అభివృద్ధి పనులు ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేశానని చెప్పారు. దీనిని ప్రతిపక్ష టీడీపీ, బీజేపీ నేతలు హేళన చేసి మాట్లాడుతున్నారు..కేంద్ర నిధులతో చేసి గొప్పలు దేనికని..నిజమే కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి చేశానని చెప్పారు. మరి 2014లో కూడా కేంద్రంలో ఇదే ఎన్డీఏ ప్రభుత్వం ఉంది, అప్పుడు టీడీపీ ఎంపీ మురళీమోహన్ అని..మరి ఎందుకు అభివృద్ధి పనులు చేయలేదని ఎంపీ భరత్ ప్రశ్నించారు. ఎన్డీఏలో అప్పుడు టీడీపీ భాగస్వామిగా ఉంది కదా..నిధులు అడిగితే కేంద్రం ఇస్తుంది కదా..ఎందుకు చేయలేదో మురళీమోహన్ చెబుతారా, కనీసం టీడీపీ నేతలైనా చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. విమర్శించడం, నోటికొచ్చినట్టు మాట్లాడటం కాకుండా 'ఎందుకు టీడీపీ నేతలు' నగరాన్ని అభివృద్ధి చేయాలేదో ధైర్యం ఉంటే నిజాయితీగా చెబితే వింటాం అన్నారు. 2019 ఎన్నికలలో నేను కాకుండా టీడీపీ ఎంపీ విజయం సాధిస్తే..రాజమండ్రి నగరంలో ఈ అభివృద్ధి జరిగేది కాదని అన్నారు. నేను ఎంపీగా గెలవడం వల్లనే కేంద్ర ప్రభుత్వంతో దెబ్బలాడి, మంత్రుల దృష్టికి సమస్యలను వివరించి గ్రాంట్స్ మంజూరు చేయించినట్టు తెలిపారు. టీడీపీ హయాంలో మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి శాంక్షన్ అయిందని, అది కేన్సిల్ అయితే ఒక్క నాయకుడు నోరు మెదపలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మళ్ళా కేంద్ర మంత్రుల దృష్టికి, లోక్‌సభలో ప్రస్తావించి, సంబంధిత అధికారులను కలుసుకుని నానాపాట్లు పడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి శాంక్షన్ చేయిస్తే..శంకుస్థాపన జరిగి పునాదులు పడి నిర్మాణ పనులు జరుగుతుంటే టీడీపీ నేతలు ఒకరొకరు మా ప్రభుత్వ హయాంలోనే శాంక్షన్ అయింది, మా గొప్పే అంటూ కూనిరాగాలు తీస్తున్నారు.. సిగ్గుందా అని ప్రశ్నించారు. అవి మేమిచ్చిన నిధులే అని బీజేపీ నేతలు అంటున్నారని..అనేటప్పుడు ఆ నిధులు శాంక్షన్ వెనుక ఎవరి కష్టం ఎంత ఉందో తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. కేంద్ర నిధులైనా..ఎంపీగా నేను ప్రయత్నించకపోతే, పదేపదే కష్టపడకపోతే శాంక్షన్ కావనే విషయం విమర్శించే నాయకులకు తెలియంది కాదన్నారు. పనులు శరవేగంగా జరుగుతుంటే..నిర్మాణ పనులు పూర్తయ్యే సమయంలో అదంతా తమ క్రెడిట్ అని చెప్పుకోవడానికి ప్రతిపక్ష నేతలు పడే పిల్లి మొగ్గలు చూస్తుంటే నవ్వొస్తోందన్నారు. రాజమండ్రి ఎంపీగా నేనెంత వరకూ అభివృద్ధి చేయగలనో అంతకు మించి నగరంలో అభివృద్ధి చేశానని ఎంపీ భరత్ తెలిపారు. చాలా గర్వంగా, ధైర్యంగా నేను చెప్పగలనని, నాకులా టీడీపీ నేతలు వారి హయాంలో ఏమి చేశారో చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నగరాన్ని విశ్వ నగరంగా అభివృద్ధి చేసి, ప్రపంచ పటంలో ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. నగరంలో నేను చేసిన అభివృద్ధి నచ్చితేనే నాకు ఓటు వేయండి అని ప్రజలకు ఎంపీ భరత్ విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఆయన నగరంలోని 10, 35 వార్డులలో కూడా పర్యటించారు.

### ప్రచారంలో దూసుకుపోతున్న గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం మేజర్ న్యూస్ :** పి.గన్నవరం మండలంలోని బెల్లంపూడి, ఆదిమూలం వారి పాలెం గ్రామాలలో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల పి.గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల వద్ద నుండి ఓట్లను అభ్యర్థించారు. అమలాపురం పార్లమెంట్ కూటమి అభ్యర్థి అయిన గంటి హరీష్ మాధుర్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను గెలిపించాలని ఆయన ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు షేక్ సుభాన్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాదనాల శ్రీ వెంకట సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల ఎంపీటీసీల సమాచార అధ్యక్షుడు ఆదిమూలం సూర్యనారాయణ, కూటమి పార్టీల నాయకులు నూకపెయ్యి ప్రసన్నకుమార్, అనిశెట్టి శేషారావు, ఆదిమూలం వెంకన్న, వెంకన్న బాబు, యల్లమిల్లి అగ్గి రాముడు, ముచ్చర్ల సాయి సత్యనారాయణ, షేక్ దొరబాబు, పప్పుల సాయిబాబు, మట్ట మాసేరావు, తోట శ్రీను, వీర మహిళలు ఏసమ్మ, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

### దోర్లమాంబిక అమ్మవారి

### తీర్థ, జాతర మహోత్సవాలు, ప్రత్యేక పూజలు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని దుప్పలపూడి గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత దొర్లమాంబిక అమ్మవారి యుద్ధ జాతర మహోత్సవంలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన గ్రామ దేవత శ్రీ దోర్ల మాంబిక అమ్మవారికి జాతర ఉత్సవాల సందర్భంగా తొలిత అమ్మవారి మూల విరాట్ కుప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రాత్రి జాతర, గురువారం తీర్థ మహోత్సవం నిర్వహిస్తున్నట్లుఆలయ కమిటీ తెలిపారు. పూజా కార్యక్రమంలో వెంకట సత్య శేష సాయి ఉదయ భాస్కర్, శ్రీదేవి, శ్రీ వర్ష, శ్రీ రీ హ, రవి శ్రీమణి,శంకర శేషగిరిరావు, ప్రమీల రాణి, సాయి శైలజ, వెంకట్రావు, గృహలక్ష్మి, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

### సిఎంఎస్ అకాడమీతో

### కిట్స్ మహిళా ఫార్మసి కళాశాల ఉపాధి - నైపుణ్య శిక్షణ అవగాహన ఒప్పందం.



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పరిధిలో ఉన్న దివిలి గ్రామంలో గల కిట్స్ మహిళా ఫార్మసి కళాశాల మరియు సిఎంసి ప్రయోగశాలల ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (విశాఖపట్టణం) పరస్పర ఉపాధి నైపుణ్య శిక్షణ అవగాహన ఒప్పందం జరిగిందని కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎంసి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఐ.శ్రీనివాసరావు, కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా.గుడిపాటి మధు అవగాహన పత్రాలను మార్చుకోవడం జరిగింది. ఉపాధి నైపుణ్య శిక్షణ ద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మీద ఎన్.ఐ.ఇ.ఎల్.ఐ.టి. ద్వారా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, త్రీడి ప్రింటింగ్, రోబోటిక్ ప్రాసెసింగ్ ద్వారా 21వ శతాబ్దపు ఉపాధి నైపుణ్యాలను, పారిశ్రామిక వ్యవస్థాపకత శిక్షణ (ఎంటర్‌ప్రైన్యూర్ షిప్) అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ డా.జి.జగదీశ్వరరావు, కిట్స్ మహిళా ఫార్మసి కళాశాల ఫ్యాకల్టి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ ఆదివారం సాయంత్రం జి తెలుగులో హనుమాన్




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జి తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ పాన్ ఇండియా సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న సెన్సేషనల్ మూవీ హనుమాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత నిరంజన్ రెడ్డి సమర్పణలో రూపొందిన ఈ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ అందిస్తోంది జీ తెలుగు ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో రూపొందిన హనుమాన్ ' చిత్రాన్ని ఆస్వాదించడానికి మీరూ సిద్ధంగా ఉండండి. బుల్లితెరపై 'హనుమాన్' ఆగమనం ఈ ఆదివారం (ఏప్రిల్ 28) సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఆకట్టుకునే కథ, యాక్షన్ సిక్వెన్స్, హనుమంతు, మీనాక్షి (అమృతా అయ్యర్)ల ప్రేమ వంటి అంశాలతో ఆసక్తికరంగా సాగే ఈ సినిమా ప్రేక్షకులను ప్రతిక్షణం ఉత్కంఠకు గురిచేస్తుందనడంలో సందేహం లేదు. ప్రేమ, ధైర్యం, దైవత్వంతో ముడిపడి ఉండే హనుమాన్ సినిమా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.ఈ వారాంతాన్ని మరింత స్పెషల్ చేసేందుకు సూపర్ హిట్ సినిమా హనుమాన్తో పాటు మరిన్ని సర్ప్రైజ్లను అందిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫీ కాంటెస్ట్లో పాల్గొని కళ్లుచెదిరే కిచెన్ ఐటెమ్స్ను బహుమతులుగా పొందవచ్చు. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా.. మీ పిల్లలకి ఇష్టమైన సూపర్హీరో గెటప్ వేసి వారితో ఒక సెల్ఫీ తీసుకుని 9966034441 నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వాలి, లేదంటే టీవీ స్క్రీన్పైన కనిపించే కోడ్ని స్కాన్ చేసి కూడా సెల్ఫీని అప్లోడ్ చేయవచ్చు. విజేతల వివరాలను హనుమాన్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. అంతేకాదు హనుమాన్ జిగ్సా ఫజిల్ గేమ్ ని లాగిన్ అయి ఇచ్చిన టైమ లోగా లెవల్స్ను పూర్తి చేస్తూ స్కోర్ బోర్డు లో లీడర్ గా నిలవండి ఇంకెందుకు ఆలస్యం వెంటన్ గేమ్ ఆడేయండి..!

## రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

### - జిల్లా కలెక్టర్ జె.నివాస్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** లోక్ సభ, శాసనసభ ఎన్నికలు -2024 సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీఎంసీ) అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, సామాజిక మాధ్యమాలైన సోషల్ మీడియా, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు, వికీపీడియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని, వీటిలో ప్రసారాలకు కూడా ఎంసీఎంసీ అనుమతి ఇస్తుందని ఆయన తెలిపారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలుగానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్ణీత నమూనాలో ప్రకటన ప్రసారం చేయుటకు 3 రోజులు ముందుగా జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రిజిస్టర్ కానీ రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతి మంజూరు చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ ప్లే, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్‌లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు, వికీపీడియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయన్నారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికలలోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధ్రువీకరణ పొందాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ప్రచురించాల్సి ప్రకటనలకు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుంచి అనుమతి పొందిన ప్రకటనలను మాత్రమే ప్రచురించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎంసీఎంసీ అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ను సంబంధిత ప్రకటనపై సూచించించడం జరుగుతుందని, ఈ విషయాన్ని అన్ని ప్రసారమాధ్యమాలు గమనించాలని ఆయన సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ హెచ్చరించారు. వీటితోపాటు చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్) ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు.

### జిల్లాలోని 07 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 11 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న జిల్లా కలెక్టర్**

**- బుధవారం శంఖవరంలో 41.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల ప్రకారం గురువారం కాకినాడ జిల్లాలోని 07 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 11 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రేపు గండేపల్లి, జగ్గంపేట, పెద్దాపురం, పిఠాపురం, ప్రతిపాడు, ఏలేశ్వరం, కిర్లంపూడి మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. అలాగే గొల్లప్రోలు, కోటనందూరు, పెదపూడి, రౌతులపూడి, సామర్లకోట, కాజులూరు, కాకినాడ అర్బన్ మరియు రూరల్, కరప, తుని మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం కాకినాడ జిల్లాలో శంఖవరం మండలంలో 41.6 డిగ్రీల సెల్సియస్ అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలి. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

## కోలమూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** కోలమూరు గ్రామం లో అయినం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 50 మంది తెలుగు దేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనికి పార్టీ యువ నాయకులు చెల్లుబోయిన నరేన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలతలు సాదరంగా పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరేన్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కు, ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉంటామని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రతీ ఇంటిలో మంచి జరిగిందని వివరిస్తూ.... మీకు మంచి జరిగిందని భావిస్తే వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే గా చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ ని, యంపి గా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ని నెగ్గించాలని కోరారు. డాక్టర్ పద్మలత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి బి.సి పక్షపాతి అని, బిసి లు సామాజికంగా రాజకీయం గా అభివృద్ధి చెందాలని మనల్ని ముందు వరుసలో నిలబెట్టారని , అలాంటి బిసి పక్షపాతి గా ఉన్న జగన్ ని మనం తిరిగి ముఖ్యమంత్రిగా నెగ్గించుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు . ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ జెసియస్ ఇన్చార్జి తాటికొండ విష్ణుమూర్తి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి వివక్ష లేకుండా పేదరికమే అర్హతగా భావించి 215 కోట్ల రూపాయలు ఒక్క కోలమూరు గ్రామానికే వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు ద్వారా అందించారని, మంత్రి వేణు కో ఆర్డినేటర్ గా నియమితులైన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టారని, కోలమూరు గ్రామం లో స్మశానం వాటికి అభివృద్ధి కి, గోదావరి తాగునీరు కోసం ప్రత్యేక గ్రాంట్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పడాల వీర ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు పరిమి దుర్గారావు, మండల రైతు సలహా కమిటీ సభ్యులు అల్లాడ వెంకట శ్రీనివాస్, కొంతమూరు గ్రామ కమిటీ అధ్యక్షులు అత్తిలి భీమ శంకరం, ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ, మండల రైతు విభాగం అధ్యక్షులు పిన్నమరెడ్డి సూర్యచంద్రం, రాష్ట్ర మైనారిటీ సెల్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఆలీ, మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మట్టా బాలాజీ, గ్రామ బిసి సెల్ అధ్యక్షులు జాన రవి , జిల్లా యసి సెల్ సంయుక్త కార్యదర్శి కొడమంచిలి కోటిబాబు, మండల యసి సెల్ ప్రధాన కార్యదర్శి బొట్ల వెంకన్న , మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలిన నాగరాజు, బొర్రా అయ్యప్ప, బొట్ల పెంటయ్య, ఆనెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ కార్యక్రమంలో ర్యాలీ

### -ర్యాలిని ప్రారంభించిన ఆర్వో



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండల ఎంసిసి కన్వీనర్ మరియు ఎంపిడిఓ ఉషారాణి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్దాపురం నియోజకవర్గ ఆర్వో జె.సీతారామారావు ప్రారంభించి మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక ఎన్నికలలో నూరుశాతం పోలింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కావున ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అలాగే స్వీప్ లక్ష్యం నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని, ఓటు ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలని ఆయన తెలిపారు. ఈ ర్యాలీ ఎంసిసి కన్వీనర్ ఉషారాణి ఆధ్వర్యంలో పెద్దాపురం మున్సిపల్ సెంటర్ మీదుగా, జి.రాగంపేట వరకు చేరుకుని, జి.రాగంపేటలో ఓటు హక్కు ప్రాముఖ్య తెలుపుతూ మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ & పిఆర్డి నక్కా సత్యనారాయణమూర్తి, పంచాయతీ సెక్రటరీలు త్సలికి దొరబాబు, జ్యోతుల పద్మరాజు, ఫణికుమార్, సుభాని, భార్గవ్, భారతి, నిర్మలాదేవి, కళావతి, ఎల్.వి.లక్ష్మీదేవి, శ్యామలాదేవి, శ్రీదేవి, ఈశ్వరరావు, బి.బి.వి.వి.రమణ, రాధాకృష్ణ, శ్రీనివాసరావు, రమేష్‌బాబు, సుధాకర్, పి.సి. లక్ష్మణ్, మండలంలోని సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో స్వీప్ కార్యక్రమంపై బుర్రకథ కళాకారులచే అవగాహన కల్పించడం జరిగింది.

## రాజమండ్రి రూరల్ నామినేషన్ దాఖలు చేసిన వేణు..

**- అట్టహాసంగా నామినేషన్ దాఖలు**

**చేసిన రూరల్ నియోజకవర్గం వై.సి.పి అభ్యర్థి చెల్లుబోయిన వేణు**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** రూరల్ నియోజకవర్గం వై.సి.పి అభ్యర్థి చెల్లుబోయిన వేణు వెంట జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, రాష్ట్ర బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెడపాటి షర్మిలారెడ్డి, తూర్పుగోదావరి వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత, వై.ఎస్.ఆర్ పార్టీ సీనియర్ నాయకులు నక్కా రాజుబాబు,ప్రముఖ న్యాయవాది గోండేశి శ్రీనివాసరెడ్డి,వైశ్య సంఘం నాయకులు బోండాడ ప్రభాత్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో పచ్చిపాల సంతోష్ ప్రతిభ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 2024 ఎస్ఎస్‌సి పరీక్షలలో గోరింట గ్రామానికి చెందిన పచ్చిపాల సంతోష్ 600కు 570 మార్కులు సాధించి అత్యుత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచారని వాగ్దేవి ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు మణుగుల గోవిందరాజులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ వాగ్దేవి ట్యూషన్ సెంటర్ ద్వారా ఈ విద్యార్థి చదువుకుని అత్యుత్తమ స్కోర్‌తో ప్రతిభ కనబరిచాడని ఆయన తెలిపారు. ఈ సంందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు, పలువురు అభినందించినవారిలో ఉన్నారు.

## మహారాణి సత్రం వద్ద మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో మహారాణి సత్రం వద్ద దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్షిక సంప్రదాయం ప్రకారం ఏర్పాటులో భాగంగా బుధవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈఓ తెలుపుతూ వేసవి దృష్ట్యా ప్రజలకు బాటసారులకు ఉపయోగార్థంగా ఉపయోగపడుతుందని, కావున సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రం సిబ్బంది నక్కా రాజుబాబు, సిహెచ్.కుమార్, రావాడ శివదుర్గప్రసాద్, తదితరులు ఉన్నారు.



# కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఐదు మంది నామినేషన్లు

- ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో 36 మంది నామినేషన్లు
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ వెల్లడి











**కాకినాడ, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి కాకినాడ జిల్లాలో బుధవారం నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో 36 మంది నామినేషన్లు, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఐదు మంది నామినేషన్లు మెత్తం- 41మంది నామినేషన్ లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కరణం త్రినాథ్ ఒక సెట్, జనసేన పార్టీ నుంచి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఒక సెట్, సీపీఐఎం లిబరేషన్ పార్టీ అభ్యర్థి బుగత బంగారురావు ఒక సెట్, సీపీఐఎం లిబరేషన్ పార్టీ అభ్యర్థి గొడుగు సత్యనారాయణ రెండు సెట్లు, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి అదట్రా వెంకన్న దోర ఒక సెట్ నామినేషన్లను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

అదేవిధంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి తుని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుంచి శ్రీనివాసరావు గిలం ఒక సెట్లు, వైఎస్సార్ సీపీ పార్టీ నుంచి దాడిశెట్టి రామలింగేశ్వరరావు మూడు సెట్లు, దాడిశెట్టి లక్ష్మి చైతన్య రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి ఆది వెంకట సత్యనారాయణ వేగి ఒక సెట్, బహుజన సమాజ్ పార్టీ నుంచి నూకరాజు కర్రి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం దళిత బహుజన పార్టీ నుంచి కొండబాబు నేతల ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థి పిల్లి బాల రాముడు నాలుగు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి కొత్తపల్లి అర్జునరావు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థి సూర్ల శ్రీనివాస్ ఒక సెట్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి శ్రీనివాసు ఆసిన ఒక సెట్, వైఎస్సార్ సీపీ నుంచి వరుపుర వీర వెంకట సత్య సూరిబాబు ఒక సెట్ సెట్ నామినేషన్ వేశారన్నారు. పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి పవన్ కళ్యాణ్ కొణిదల రెండు సెట్ల, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి మద్దూరి వీరబాబు ఒక సెట్, భారత చైతన్య యువజన పార్టీ నుంచి తిమ్మన్న సింహాద్రి ఒక సెట్, జైభీమ్ రావ్ భారత్ పార్టీ నుంచి జగ్గారపు మల్లిఖార్జున రెండు సెట్లు, వైఎస్సార్ సీపీ నుంచి వంగా కాశీ విశ్వనాథ్ రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి ఈటీ జగదీష్ ఒక సెట్, కాంగ్రెస్ పార్టీ నుంచి మాదేపల్లి సత్యానందరావు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థి పైండా వీర ప్రభాకర్‌రావు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థి గౌరి మణి బొలిసెట్టి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి కర్రి గోపాలకృష్ణ ఒక సెట్, జనసేన పార్టీ అభ్యర్థి పంతం సందీప్ రెండు సెట్లు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి పలివెల స్వరూప్ ఒక సెట్టు, కాంగ్రెస్ పార్టీ నుంచి పిల్లి సత్యలక్ష్మి ఒక సెట్టు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిల్లి సుజన ఒక సెట్టు, బహుజన సమాజ్ పార్టీ నుంచి సాధనాల రాజు ఒక సెట్టు నామినేషన్ పత్రాలు సమర్పించారని ఆయన తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గం ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి కేశవరపు రామ మోహనరావు మూడు సెట్లు, కాకినాడ పట్టణ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ నుంచి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఒక సెట్, ద్వారంపూడి వీరభద్రారెడ్డి ఒక సెట్, జైభీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థి గింజల చక్రవర్తి రెండు సెట్లు, తెలుగుదేశం పార్టీ నుంచి నారాయణరావు బొడ్డు ఒక సెట్, వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు.

జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుంచి జ్యోతుల వెంకట అప్పారావు అనే నెహ్రూ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థి డా. సంకుమళ్ల అప్పారావు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థి పాఠంశెట్టి సూర్య చంద్ర ఒక సెట్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కొత్తపల్లి సూరిబాబు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు.

## వైభవంగా మహాలక్ష్మి తీర్థం



**పెదపూడి, మేజర్ న్యూస్ :** పెదపూడిలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి జాగరణ అనంతరం తెల్లవారు జామున అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ని ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి ఇష్టమైన క్షీరాన్నం నైవేద్యంగా చెల్లించి, కోళ్లు, అరటి గెలలు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతే దేశానికి ప్రగతి

- ఎంపిడిఓ ఉషారాణి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పల్లె ప్రగతే దేశానికి ప్రగతి అని పెద్దాపురం ఎంపిడిఓ ఎం.ఉషారాణి తెలిపారు. బుధవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ పల్లె ప్రగతే దేశానికి ప్రగతి అని గ్రామ పంచాయతీ సక్రమ నిర్వహణ దేశ అభివృద్ధికి సూచిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ & పిఆర్‌డి నక్కా సత్యనారాయణమూర్తి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది జగన్నాధరావు, మహేష్, సుదాకర్, శ్రీరామ్, రోజా, పంచాయతీ సెక్రటరీలు త్సలికి దొరబాబు, జ్యోతుల పద్మరాజు, ఫణికుమార్, సుభాని, భార్గవ్, భారతి, నిర్మలాదేవి, కళావతి, ఎల్.వి.లక్ష్మీదేవి, శ్యామలాదేవి, శ్రీదేవి, ఈశ్వరరావు, బి.బి.వి.వి.రమణ, రాధాకృష్ణ, శ్రీనివాసరావు, రమేష్‌బాబు, మండలంలోని సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో రూ. 3.50 లక్షల నగదు సీజ్

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణం లోని మెహర కాంప్లెక్స్, ఉండూరు రోడ్డు చెక్ పోస్టుల వద్ద ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు నిర్వహించిన విస్తృత తనిఖీల్లో సుమారు రూ. 3.50 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా నగదును తరలిస్తున్నందున పలువురి నుంచి నగదు సీజ్ చేసి పెద్దాపురం ఎన్నికల అధికారి కార్యాలయానికి అధికారులు తరలించారు.

## కాకాణికి 'ప్రతిఘటన' సినిమా చూపించడం ఖాయమన్న సోమిరెడ్డి

**నెల్లూరు,మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి టీడీపీ అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నామినేషన్ ) దాఖలు చేశారు. సోమిరెడ్డి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. కూటమి అభ్యర్థి నామినేషన్‌కు వేలాదిగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో వెంకటాచలం జాతీయ రహదారి జన సందోహంగా మారింది. నామినేషన్ వేసిన అనం తరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సర్వేపల్లి అభ్యర్థిగా రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. డమ్మీ అభ్యర్థిగా తన కోడలు శృతి నామినేషన్ దాఖలు చేశారన్నారు. పిలుపు ఇవ్వకపోయిన సర్వేపల్లి ప్రజలు వేలాదిగా తరలివచ్చారని తెలిపారు. మేనిఫెస్టో ద్వారా వంద హామీలు ఇచ్చిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మరన్నారు. మద్య నిషేధం, 45 ఏళ్లకే పించన్, కరెంటు చార్జీలు హామీలను విస్మరించిన జగన్ని ప్రజలు నమ్మరన్నారు. 99 శాతం హామీలు అమలు చేసాను అని జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల, అరాచకాల రాష్ట్రంగా జగన్ మార్చారని విరుచుకుపడ్డారు. ఐదేళ్ల దోపిడీపై ప్రతిఘటనకు బహుమానంగా తనపై 18 కేసులు పెట్టారని మండి పడ్డారు. నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ మందును ఎరులై పారిస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో కల్తీ మద్యం.. ఇప్పుటి ఎన్నికలు మద్యంతో చేయాలని కాకాణఇ చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకణి కల్తీ మద్యానికి బలి కావద్దని ప్రజలకు విన్నవించారు. సర్వేపల్లి ప్రజలు కాకాణికి ప్రతిఘటన సినిమా చూపించేందుకు సిద్ధంగా ఉన్నారు.

## దళిత యువకుల మృతికి కారణమైన హెూంమంత్రిని ప్రజలు తిప్పికొట్టాలి

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** అధికార పార్టీ ప్రలోభా లకు ప్రజలు దూరంగా ఉండాలని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరికోరారు. బుధవారం గోపాలపురం మండలంలో విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్న బీజేపీ రాజమహే ంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి పూరందేశ్వరికి తెలుగు మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలు నియోజవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అక్రమ సంపాదనపై దృష్టి తప్ప, అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని ఆగ్రహించారు. దళిత యువకులకు మృతికి కారణమైన హెూం మంత్రి వనితను ప్రజల తిప్పికొట్టాలన్నారు. ఫ్లెక్సీల విషయంలో దళిత యువకుడు బలవన్మరణానికి హెూం మంత్రి కారణమయ్యారని మండిపడ్డారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గోపాలపురం నియోజవర్గ పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఉన్న స్మశాన భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజమండ్రి పార్లమెంటు పరిధిలో ఉన్న ఎన్డీఏ కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు అందరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకుల ప్రలోభాలకు, బెదిరింపులకు ప్రజలు లొంగవద్దన్నారు.మే 13న స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగిం చుకోవాలని పురందేశ్వరి వినతి చేశారు. కాగా.. పూరందేశ్వరితో పాటు గోపాలపురం నియోజకవర్గం కూటమి

## బీజేపీ వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తుంది : డాక్టర్ చింతామోహన్

**తిరుపతి,మేజర్‌న్యూస్ :** బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తుందని, ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనార్టీలకురిజర్వేషన్లు రద్దవుతా యని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ) కుట్రల పట్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటు హక్కుతో బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. భారతదేశం ఏమైపోతుందోనన్న ఆందోళన అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోందన్నారు, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభమైందని, ఈసారి బీజేపీ ప్రతిపక్ష స్థానానికి పరిమితమవుతుందని అన్నారు.మేకప్ లేనిదే మోదీ బయటకు రారని, ఆయన మేకప్ ఖర్చురోజుకు రూ.20 వేలు అవుతుందని చింతామోహన్ అన్నారు. రాష్ట్రంలోని టీడీపీ , వైసీపీ పార్టీలు మోదీ, అమిత్ షా జేబులోకి వెళ్లిపోయా యని విమర్శించారు. రాబోయే పదిహేను రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఆంధ్రప్రదేశ్ ప్రజలు, దేశ ప్రజలు విజ్ఞతతో, వివేకంతో, ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఓటు వేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూల గాలి వీస్తోందన్నారు.కాంగ్రెస్ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చింతామోహన్ అన్నారు. రైతుల పండించే పంటలకు మద్దతు ధర కోసం చట్టం చేస్తామని, ప్రతి నిరుపేద మహిళలకు ఉచితంగా సంవత్సరానికి లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇంటర్ డిగ్రీ చదివే విద్యార్థులకు రూ. 30 వేలు, పీజీ విద్యార్థులకు రూ. 40వేలు స్కాలర్‌షిప్ అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం చింతామోహన్ పేర్కొన్నారు.

## శ్రీకాకుళం ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో మహిళా సదస్సు.. పాల్గొననున్న చంద్రబాబు

**శ్రీకాకుళం,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షుడు ,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండో రోజు బుధవారంపర్యటిస్తున్నారు ఈసందర్భంగా శ్రీకాకుళం ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో మహిళా సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. రాత్రికి పార్టీ కార్యాలయంలోని క్యాంప్ సైట్‌లో బాబు బస చేస్తారు.కాగా మహిళలతో నిర్వహించే సమావేశానికి వెళ్లేందుకు కుదరదని చంద్రబాబు, నాయకులకు పోలీసులు ఆంక్షలు విధించారు. బుధవారం ఉదయం 11గంటలకు ఎన్టీఆర్ ఎంహెచ్ స్కూల్ మైదానంలో మహిళలతో సమావేశం ముందే ఖరారు అయింది. చంద్రబాబు టీడీపీ జిల్లా ఆఫీసు నుంచి ఉదయం 10.50 గంటలకు రోడ్డుమార్గంలో బయల్దేరతారు. అయితే బుధవారం ఉదయం రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు నామినేషన్ వేయనున్నారు. కార్యకర్తలతో కలసి ఏడురోడ్ల జంక్షన్ నుంచి ర్యాలీ చేసుకుంటూ 80 అడుగుల రోడ్డుమీదుగా వెళ్లి కలెక్టరేట్‌కు చేరుకుంటారు. అయితే ఆ రోడ్డులోనే టీడీపీ జిల్లా కార్యాలయం ఉంది. అదే రోడ్డు నుంచి చంద్రబాబునాయుడు కాన్వాయ్‌ను విడిచిపెడితే.. లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తుతాయని.. రెండుగంటల ఆలస్యంగా టీడీపీ కార్యాలయం నుంచి చంద్రబాబు బయటకు రావాలని పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ విషయాన్ని మంగళవారం రాత్రి టీడీపీ జిల్లా ఆఫీసు వద్దకువెళ్లి చెప్పారు.

దీంతో కలెక్టర్, ఎస్పీతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడారు. ఎట్టకేలకు టీడీపీ జిల్లా ఆఫీస్ నుంచి చంద్రబాబునాయుడు కాన్వాయ్‌ను గంట తర్వాత అంటే.. 11.50 గంటలకు బయల్దేరాలని పోలీసులు స్పష్టం చేశారు.కాగా టీడీపీ అధినేత చంద్రబాబు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గాల నేతలు ఏర్పాట్లు పూర్తి చేశారు. చంద్రబాబు పర్యటనకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని ఆమదాలవలస, పాతపట్నం టీడీపీ అభ్యర్థులు కూన రవికుమార్,మామిడిగోవిందరావు పిలుపునిచ్చారు.

## నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి మృతి..

**నెల్లూరు మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం, ముసునూరు టోల్ ప్లాజా దగ్గర బుధవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ని ఓవర్ టేక్ చేయబోయి. వెనుక నుంచి కారు ఢీ కొంది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణరెడ్డి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి నియోజకవర్గ వై ఎస్ సి పి ఎమ్మెల్యే అభ్యర్థిగా డా. సత్తి సూర్యనారాయణరెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఆయన కుటుంబ సమేతంగా బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎన్నికల నిబంధనలను అనుసరించి, అనుమతించిన సంఖ్య మేరకు ముఖ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చిన రిటర్నింగ్ అధికారి మాధురికి నామనేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం డాక్టర్ సూర్యనారాయణరెడ్డి సతీమణి సత్తి ఆదిలక్ష్మి వైయస్సార్సీపి నాయకులతో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామనేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ వేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నా విజయం తథ్యంమని, గతంలో వచ్చిన మెజారిటీ కన్న అత్యధిక మెజారిటీతో గెలిచి అనపర్తి సీటు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తానని అన్నారు. సీఎం జగన్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అనపర్తి నియోజకవర్గం ప్రజల తోడ్పాటుతో తాను విజయం సాధించడం ఖాయమన్నారు. నాకు పోటీగా ఎవరున్న నేను అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వివిఆర్ సుబ్రహ్మణ్యం, నేత్రవైద్యులు డాక్టర్ తేతలి సత్యనారాయణరెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ పూర్వపు ప్రతిపక్ష నేత సత్తి రామారెడ్డి, డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి. ఆర్.కె.ఎగ్స్ అధినేత తేతలి రాధాకృష్ణారెడ్డి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), వైకాపా రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బుధవారం బీఎస్పీ పార్టీ తరపున కొల్లం శ్రీను నామినేషన్ దాఖలు చేశారు.

## బండారు నామినేషన్‌కు పోటెత్తిన జనకెరటం...

-కొత్తపేటలో జన హెూరు - సైకిల్ జోరు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెదేపా, జనసేన, బిజెపి కూటమి కొత్తపేట నియోజకవర్గ అభ్యర్థిగా బండారు సత్యానందరావు తమ నామినేషన్ పత్రాన్ని ఆర్డిఓ ఆఫీస్ నందు ఆర్వో జి.వి.వి సత్యనారాయణ కు బుధవారం అందచేశారు.వాడపాలెం తన నివాసం నుండి తెదేపా,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని భారీ ర్యాలీగా తాళ్ళమ్మ గుడి దగ్గర నుండి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ఎన్డీఏ పార్టీల కూటమి కుటుంబ సభ్యులు,మహిళలు,యువకులు ,పెద్దలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ ఉత్సాహం ప్రజాస్పందన ఏనాడు చూడని విధంగా ఈ నామినేషన్ కార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవడం చాలా సంతోషకరం ఉందని వ్యక్తం చేశారు.ప్రజల యొక్క స్పందన చూస్తుంటే మే 13న ఎన్నికల రోజున బటన్లు నొక్కి సైకిల్ గుర్తుకు ఓటు వేస్తుంటే ఈవీఎంలు కూడా తట్టుకోలేవని నియోజకవర్గంలో అఖండమైన మెజారిటీ ఖాయం అయిందన్నారు.ప్రజలలో చంద్రబాబుపై నమ్మకం పెరిగిందని,సంపద సృష్టించే దార్శనికుడు ప్రజలకు ఆదాయం తెచ్చి పంచగలిగే వ్యక్తి చంద్రబాబని అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబుకు మద్దతుగా పవన్ కళ్యాణ్ కేంద్రంలో మోడీ నిలబడటంతో డబల్ ఇంజన్ సర్కారు రాష్ట్రంలో కేంద్రంలో వస్తుందని గ్రామాలలో ప్రజలే చెబుతుంటే వైసీపీని ఇంటికి తరిమేయడం ఖాయం అయిందని ఎద్దేవాచేశారు.వైసీపీ నాయకులే మా కార్యకర్తలకు ఫోన్లు చేసి అభినందిస్తుంటే ఎన్డీఏ కూటమి విజయం తథ్యం అని వారే ఒప్పుకుంటున్నారని అన్నారు.ప్రజలందరూ ఒకే మాట సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో ఉన్నారని,అది మే 13న పోలింగ్ రోజున ఓట్ల రూపంలో జూన్ 4న ఫలితాల రూపంలో వస్తుందని బండారు ధీమా వ్యక్తం చేశారు.అనంతరం అక్కడ నుండి ప్రధాన రహదారి వెంబడి ఊరేగింపుగా కొత్తపేట సాయిబాబా గుడి వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# స్వయం సిద్ది క్షేత్రం 'తొలి తిరుపతి'

- 9 వేల ఏళ్ళ చరిత్ర కల ఆలయం
- తిరుమల, సింహాచలం కంటే పురాతనమైనదిగా ప్రఖ్యాతి
- భక్తుల కోర్కెలు తీరుస్తున్న స్వయంభూ శృంగార వల్లభుడు

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఏలేరు నది ఒడ్డున్న ఉన్న అతి పురాతన కాలంలో స్వయం సిద్ది క్షేత్రంగా వెలసిన స్వయంభూ శ్రీ భూసమేత శృంగార వల్లభ స్వామి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం, చదలాడ, తొలి తిరుపతిలో వెలసిన స్వామి వారి కళ్యాణం, అత్యంత వైభవంగా నిర్వహించబడింది. చదలాడ తొలి తిరుపతి విశిష్ట నిర్మాణ శైలితో ఉండే ఈ పుణ్యక్షేత్రం సింహాచలం, తిరుమల తిరుపతి కంటే పురాతనమైనదిగా పేర్కొంటారు. తొలి తిరుపతిగా పేరొందిన ఈ గ్రామంలోని ఆలయం 9వేల సంవత్సరాల క్రితం నాటిదని, ఈ విషయం 'చాతావళి' అనే సాంస్కృతిక గ్రంథంలో కూడా ఉందని ఆలయ ప్రధాన అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు తెలిపారు. దేశవ్యాప్తంగా మొత్తం 108తిరుపతులు ఉండగా వాటిలో 'తొలి తిరుపతి'దే తొలి స్థానమని పేర్కొంటున్నారు. ఈ ఆలయం మాదిరిగానే పెద్ద తిరుపతి (తిరుమల తిరుపతి), లో కూడా 7 ద్వారాలు ఉండడం విశేషం. ప్రతీ శనివారం ఆలయానికి భక్తులు పొటెత్తుతున్నారు. ఆలయానికి పాదయాత్రగా వచ్చి 7వారాలు మొక్కు తీర్చుకుంటే కోరిన కొర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఏడమ చేతిలో చక్రం, కుడి చేతిలో శంఖం, ఇక్కడ స్వామి ఇతర పుణ్యక్షేత్రాలలో విగ్రహాలకు భిన్నంగా ధరించి, ఉండడం విశేషం. ఇక్కడ స్వామి చేతులలో తామర పుష్పం ఉన్నట్లే తిరుమల, సింహాచలం విగ్రహాల చేతులలోను ఉన్నట్లు చెబుతారు. ఇది మూడు క్షేత్రాల మహాక్షేత్రంగా గణతికెక్కింది. ప్రధానంగా ఇది స్వయం సిద్ది క్షేత్రం. నారద మునీంద్రులు ఇక్కడ లక్ష్మీదేవిని ప్రతిష్ఠించడంతో దివ్య క్షేత్రం అవగా, శ్రీ కృష్ణ దేవ రాయలు గోదా దేవిని ప్రతిష్ఠించడంతో రాజ క్షేత్రంగా మారి మహ క్షేత్రమైంది. భోజ మహారాజు ఈ ఆలయానికి సున్నం వేయించినట్లు, విక్రమాదిత్యుడు, చత్రపతి శివాజీ, విక్టోరియా మహారాణి ఈ ఆలయ దర్శనానికి వచ్చినట్లు శశాన ఆధారాలలో ఉంది. ఆలాగే ఆలయానికి ఆగ్నేయ మూలలో చతురస్ర ఆకారంలో ఉన్న బావిని బోడ్నబావిగా పిలుస్తారు. నేల బావిగా ఉన్న ఈ బావి చుట్టు రాళ్ళు పేర్చి నిర్మించడాన్ని పురాతన నిర్మాణానికి ఆనవాలుగా చెబుతారు.

కార్తీక మాసంలో ఈ బావి నీటిని ఆలయ అర్చకులతో తోడించుకుని స్నానం చేస్తే సంతానం లేనివార్కి, సంతానం కలుగుతుందని, కార్తీక పౌర్ణమి నాడు ఆ సాన్నసం మరింత ప్రాశస్త్యమని భక్తుల నమ్మకం. బావి నీటిని చుట్టుప్రక్కల గ్రామాలవారు ఇంటికి తీసుకువెళ్ళి మామూలు నీటితో కలుపుకుని స్నానం చేసేవారు. టిటిడి సహకారంతో జీర్ణవస్థలో ఉన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు పురావస్తు శాఖ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఆలయ అభివృద్ధికి రెండు కోట్లు మంజూరు చేసింది. దాతల సహకారంతో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు దేవదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చేస్తున్నారు. ఈ నెల 19 నుండి 24వ తేది వరకు శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు, ప్రజలు, భక్తులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.